21 T

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 2022

## ప్రథమ భాష - తెలుగు (పేపర్-2)

## పార్టు - ఎ & బి

తరగతి : 9 ] (గరిష్ఠమార్కులు : 40) [ సమయం : 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు, జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి మరియు వ్యాసరూప ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 30 ] పార్ట్ - ఎ [ సమయం : 2 గం॥లు

## I. అవగాహన - ప్రతిస్పందన : (12 మార్కులు)

1. కింది వాక్యాలను సంఘటనల ఆధారంగా క్రమంలో అమర్చి రాయండి. 4×1=4 మా ॥

ఎ) వివేకానందస్వామి చికాగోలో ప్రసంగించాడు.

బి) నరేంద్రుడు బి.ఎ. పట్టా పొందాడు.

సి) ఏడేళ్ళ వయస్సులో నరేన్‌ను మెట్రోపాలిటన్ ఇన్‌స్టిట్యూషన్‌లో చేర్పించారు.

డి) 1897 మే నుండి 1898 జనవరి వరకు వివేకానందస్వామి ఉత్తర భారతదేశంలోని ఎన్నో నగరాలకు వెళ్ళారు.

ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 1×4=4

అనువుగాని చోటనధికుల మనరాదు
కొంచెముండుటెల్ల కొదువగాదు
కొండయద్దమందు గొంచెమైయుండదా?
విశ్వదాభిరామ వినురవేమ!

[ Turn Over

2. ఎటువంటి చోట అధికులమని భావించకూడదు?

3. ఎలా ఉండాలని కవి కోరుకుంటున్నాడు?

4. కొండ అద్దంలో ఏవిధంగా కనిపిస్తుంది?

5. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**క్రింది అపరిచిత గద్యభాగాన్ని చదివి ప్రశ్నలకు తగు సమాధానాలు రాయండి. 4×½=2**

విభిన్న భాషామత సంప్రదాయాలతో ఉపఖండంగా పేరొందినది. ఈ భారతమాత ఆమె పవిత్ర దేహంలో కర్ణాటక రాష్ట్రం ఒక భాగం. ఆ భాగంలో 'కూర్గ్' ప్రాంతం కూడా పేరెన్నిక గన్నదే. అందు 'విరాట్‌పేట' గ్రామం అశ్వని జన్మస్థానమై ప్రపంచమంతటా గుర్తింపు పొందింది. ఈమె 21.10.1967 న పార్వతి, అప్పనాచప్ప దంపతులకు కుమార్తెగా జన్మించింది. తండ్రి ఉద్యోగరీత్యా కన్నడ భాషా సంస్కృతులకు దూరంగా కలకత్తా నగరంలోని 'బిర్లారేయాన్స్'లో పనిచేస్తున్నాడు. శుక్లపక్ష చంద్రునిలా దినదినాభివృద్ధి చెందుతున్న అశ్వని తన ఎనిమిదో ఏట నుండే స్కూల్ పోటీల్లో పాల్గొన్నది. వంద మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్ రెండూ ఆమెకు ఇష్టమైనవే. క్రమేపి లాంగ్‌జంప్‌కు స్వస్తి చెప్పి పరుగుమీదనే దృష్టి కేంద్రీకరించింది. ఇండియన్ లేడీ రన్నర్స్ అందరిలోనూ ఎలాగైనా ఉషను అధిగమించాలనే ఆకాంక్ష బలవంతంగా ఉన్న రోజులవి. ఎందుకంటే ఉష ప్రతిభ పట్టపగటి సూర్యుడిలా వెలిగిపోతున్నది. కాని ఆ ఆకాంక్షను నిజం చేసుకోగలిగింది మాత్రం అశ్వనియే.

**ప్రశ్నలు:**

6. భారతదేశం గొప్పతనం ఏమిటి?

7. కర్ణాటకలోని 'విరాట్‌పేట' గ్రామం ఎవరివల్ల గుర్తింపు పొందింది.

8. అశ్వనికి ఇష్టమైన ఆటలు ఏమిటి?

9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

[ Contd... 3rd

ఈ క్రింది లేఖను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×½=2మా ॥

నరసాపురం,

15.01.2022.

గౌరవనీయులైన గ్రామ కార్యదర్శి,

గ్రామ పంచాయతి,

నరసాపురం.

అయ్యా!

నేను నరసాపురం గ్రామంలోని 5వ వార్డులోని ఇంటినెం. 16-1 నందు నివశిస్తున్నాను. నా పేరు వై. కిషోర్‌బాబు. మా వీధిలో రోడ్లు, డ్రైనేజీ అపరిశుభ్రంగా ఉంటున్నాయి. కుళాయిల ద్వారా వచ్చు నీరు అపరిశుభ్రంగా ఉంటుంది. సదరు విషయాన్ని పరిశీలించి రోడ్లు, డ్రైనేజీలు శుభ్రపరచాలని కోరుకుంటున్నాను. స్వచ్ఛమైన నీరు పంపిణీకి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుచున్నాను.

ధన్యవాదములు. ఇట్లు

తమ విధేయుడు

వై. కిషోర్‌బాబు,

ఇంటి నెం.16-1,

నరసాపురం.

గ్రామ కార్యదర్శి

నరసాపురం గ్రామం,

పశ్చిమగోదావరి జిల్లా.

ప్రశ్నలు :

10. పై లేఖ ఎవరు రాశారు?
11. లేఖలో పేర్కొన్న సమస్యలు ఏవి?
12. ఈ లేఖ ఎవరికి రాయబడింది?
13. పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ-సృజనాత్మకత: (18 మార్కులు)

ఈ క్రింది లఘు ప్రశ్నలకు సమాధానములు రాయండి. 2×2=4 మా ॥

14. వివేకానందుని ప్రయాణంలో కోతులగుంపు ఎదురైన సంఘటనను రాయండి.
15. జ్యోతిరావ్‌పూలేను హతమార్చడానికి వచ్చిన హంతకులు మార్పు చెందిన సంఘటనను రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి జవాబులు రాయండి. 1×4= 4మా ॥**

16. నరేంద్రుని బాల్యం విద్యాభ్యాసం గురించి రాయండి.

**(లేదా)**

సేఠ్‌జీ అంటే ఎవరు? ఆయన వ్యక్తిత్వాన్ని గురించి వివరించండి.

**ఈ క్రింది సృజనాత్మక వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి. 2×5=10మా॥**

17. శాంతి ఆవశ్యకతను తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

**(లేదా)**

ప్రేరణ పాఠం స్ఫూర్తితో మీరే అబ్దుల్ కలాం అయితే నేటి విద్యార్థులకు ఏం చెపుతారు? సందేశమివ్వండి.

18. పద్యరత్నాలు పాఠం ఆధారంగా కొన్ని నీతివాక్యాలు రాయండి.

**(లేదా)**

ప్రబోధం పాఠం ఆధారంగా స్త్రీ విద్య ఆవశ్యకతను గూర్చి రాయండి.

21T (B)

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 2022
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 2
## పార్టు - బి

తరగతి : 9 ] (గరిష్ఠమార్కులు: 10) [ సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 13 | 14 - 18 | 19 - 38 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................. క్రమ సంఖ్య : ..........................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

---

### III. భాషాంశాలు : (10 మార్కులు)

క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలను సూచించే అక్షరాలను బ్రాకెట్లలో రాయండి. 20×½ = 10

19. బ్రతికి యుండిన సుఖములు పడయవచ్చు (ఆధునిక వచనాన్ని రాయండి) [ ]

ఎ) బ్రతికి యుండిన సుఖాలు పొందలేము బి) బ్రతికి యుంటే సుఖములు పడయవచ్చును

సి) బ్రతికి ఉంటే సుఖాలు పొందవచ్చు డి) బ్రతికి యుండిన సుఖాలు కూడా పడయవచ్చు

20. చిత్త సంస్కారము లేని యాత్రల వలన ఫలము లేదు

(ఆధునిక వచనాన్ని గుర్తించండి) [ ]

ఎ) చిత్త సంస్కారం లేని యాత్రల వలన ఫలము ఉంది.

బి) చిత్త సంస్కారం ఉన్న యాత్రల వలన ఫలము ఉంది.

సి) చిత్త సంస్కారం లేని యాత్రల వల్ల ఫలం లేదు

డి) చిత్త సంస్కారం లేని యాత్రల వలన ఫలంబు లేదు

21. నేనెన్నో పుస్తకాలు రాశాను (కర్మణి వాక్యాన్ని గుర్తించండి) [ ]

ఎ) నేను చాలా పుస్తకాలు రాశాను బి) నేను కొన్ని పుస్తకాలు రాశాను

సి) నాచే ఎన్నో పుస్తకాలు రాయబడ్డాయి డి) నాకు ఎన్నో పుస్తకాలు రాసే శక్తి ఉంది

[ Turn Over

22. జ్యోతిరావ్ పూలేచే మొదటి బాలికల పాఠశాల ప్రారంభించబడింది. [ ]
(కర్తరి వాక్యాన్ని గుర్తించండి)
ఎ) జ్యోతిరావ్ పూలే మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు.
బి) జ్యోతిరావ్ పూలేతో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించబడింది.
సి) జ్యోతిరావ్ పూలే ఎన్నో పాఠశాలలు ప్రారంభించారు.
డి) జ్యోతిరావ్ పూలే బాలుర పాఠశాలను ప్రారంభించారు.

23. "నాన్నా! సావిత్రి చదువుకుని ఆ మాటలన్నీ అబద్ధాలని నిరూపిస్తుంది" అని అన్నారు సేఠ్‌జీ [ ]
(పరోక్ష కథనాన్ని గుర్తించండి)
ఎ) నాన్నా! సావిత్రి చదువుకుని ఆ మాటలన్నీ అబద్ధాలని నిరూపిస్తుంది అని సేఠ్‌జీ అన్నారు
బి) "నాన్నా! సావిత్రి చదువుకుని ఆ మాటలన్నీ అబద్ధాలని నిరూపిస్తుందని" అన్నారు సేఠ్‌జీ
సి) "నాన్నా! సావిత్రి చదువుకుని ఆ మాటలన్నీ అబద్ధాలని" నిరూపిస్తుందని అన్నారు సేఠ్‌జీ
డి) "నాన్నా! సావిత్రి బాగా చదువుకొని" ఆ మాటలన్నీ అబద్ధాలని నిరూపిస్తుందని అన్నారు.

24. తన ఆలోచనను ముగ్గురు ఉపాధ్యాయులు తీర్చిదిద్దారని కలాం అన్నారు [ ]
(ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి)
ఎ) "నా ఆలోచనను ముగ్గురు ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు" అని కలాం అన్నారు.
బి) నా ఆలోచనలను ముగ్గురు ఉపాధ్యాయులు తీర్చిదిద్దారని అన్నారు కలాం.
సి) "తన ఆలోచనను ముగ్గురు ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు" అని కలాం అన్నారు.
డి) తన ఆలోచనను ముగ్గురు ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు అని అన్నారు కలాం

25. ప్రజలందరూ భౌతికదూరం పాటిస్తున్నారు (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) [ ]
ఎ) ప్రజలు భౌతికదూరం పాటిస్తున్నారు
బి) ప్రజలందరూ భౌతికదూరం పాటించుట లేదు
సి) ప్రజలందరూ భౌతికదూరం పాటించగలరు
డి) ప్రజలు భౌతికదూరం పాటించాలి.

26. విద్యార్థులు నియమాలు పాటించారు (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) [ ]
ఎ) విద్యార్థులు నియమాలు పాటిస్తున్నారు
బి) విద్యార్థులు నియమాలు ఎక్కువగా పాటిస్తున్నారు
సి) విద్యార్థులు నియమాలు కొంచెం పాటిస్తున్నారు
డి) విద్యార్థులు నియమాలు పాటించడం లేదు

[ Contd... 3rd

27. నరేంద్రుడు సాగరంలో <u>దూకి</u> శిలను చేరుకున్నాడు.
(ఇది ఏరకమైన సంశ్లిష్ట వాక్యమో గుర్తించండి) [ ]
ఎ) శత్రర్థకం బి) అప్యర్థకం సి) క్త్వార్థకం డి) చేదర్థకం

28. స్త్రీలకు ఎన్నిక హక్కులు లభించాయి. ఒక స్త్రీని మంత్రిణిగా నియమించారు. [ ]
(సంయుక్త వాక్యాన్ని గుర్తించండి)
ఎ) స్త్రీలకు ఎన్నికల హక్కులు లభించినా స్త్రీ మంత్రిణిగా నియమింపబడలేదు
బి) స్త్రీలకు ఎన్నికల హక్కులు లభించాయి కాబట్టి ఒక స్త్రీని మంత్రిణిగా నియమించారు
సి) స్త్రీలకు ఎన్నికల హక్కులు లభించాయి. చాలా మంది స్త్రీలకు పదవులు వచ్చాయి
డి) స్త్రీలకు ఎన్నికల హక్కులు లభించినా స్త్రీలకు పదవులు రాలేదు.

29. 'వాహనాలు వేగంగా నడుపవద్దు' (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) [ ]
ఎ) సామర్థ్యార్థక వాక్యం బి) అనుమత్యర్థక వాక్యం
సి) నిషేధార్థక వాక్యం డి) హేత్వర్థక వాక్యం

30. వాళ్ళు ఎక్కడికి వెళ్తున్నారు? (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) [ ]
ఎ) ప్రశ్నార్థక వాక్యం బి) సందేహార్థక వాక్యం
సి) సామర్థ్యార్థక వాక్యం డి) నిషేధార్థక వాక్యం

31. మీరు లోపలికి రావచ్చు [ ]
(ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి రాయండి )
ఎ) అనుమత్యర్థక వాక్యం బి) విధ్యర్థక వాక్యం
సి) సామర్థ్యార్థక వాక్యం డి) నిషేధార్థక వాక్యం

32. వర్తమాన కాల అసమాపక క్రియను ఏమంటారు? [ ]
ఎ) శత్రర్థకం బి) క్త్వార్థకం సి) చేదర్థకం డి) అప్యర్థకం

**కింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి**

33. అరణ్య రోదన ..............................................................

34. గజస్నానం ..............................................................

35. బూడిదలో పోసిన నెయ్యి ..............................................................

**కింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి**

36. దీర్ఘవైర వృత్తి ..............................................................

37. మదువు ..............................................................

38. ఎల్లప్పుడు ..............................................................